




# మనం

# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

బుధవారం । 22 । జనవరి । 2025 పేజీలు: 7


# రాష్ట్రాన్ని నాటు సారా గంజాయి రహితంగా మారుస్తాం

**రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**గంజాయి, నాటు సారా నివారణే లక్ష్యంగా ఈ నెల 29 నుండి నవోదయం**

**కల్తీ మద్యం, గంజాయి విషయంలో ఉపేక్షించేది లేదు**

**త్వరలోనే కల్లుగీత కులాలకు 340 షాపులు కేటాయిస్తాం**



విశాఖపట్నం, జనవరి 21 మనం న్యూస్: రాష్ట్రంలో గంజాయి, కల్తీ మద్యం, నాటు సారా అనేది లేకుండా తయారు చేసి చూపిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని జెర్రిపోతులపాలెంలో ఉన్న మద్యం డిపోను పరిశీలించారు. నవోదయం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో నాటు సారా లేకుండా చేసి చూపిస్తామన్నారు. ఈ నెల 29 నుండి ప్రతిష్టాత్మకంగా నవోదయం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా, ఎక్కడైనా కల్తీ సారా అమ్మినట్లు తెలిసినా, గంజాయి సాగు రవాణాకు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే ఈగిల్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో నాటు సారా, గంజాయిపై డేగ కన్ను వేశామన్నారు. గతంతో పోలిస్తే పొరుగు రాష్ట్రాల నుండి మద్యం దిగుమతి చాలా వరకు తగ్గించామని, అది పూర్తిగా నిషేధించి తీరుతామన్నారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో ప్రజల ప్రాణాలు తీశారు. జే బ్రాండ్ల కారణంగా ప్రజలు కల్తీ సారా, గంజాయికి అలవాటు పడ్డారు. చివరికి ఏపీ అంటే గంజాయి క్యాపిటల్ అనే స్థాయికి దిగజార్చారన్నారు. ఇప్పటికే గంజాయి, కల్తీ సారా నివారణకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మద్యం అమ్మకాలపై 2శాతం సెస్ వసూలు చేస్తూ దాన్ని మద్యం బాధితులు, గంజాయి, డ్రగ్స్ బాధితుల పునరావాసం కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. బెల్టు షాపులు ఏర్పాటు చేసినా, బ్లాక్‌లో మద్యం అమ్మకాలు సాగించినా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమన్నారు. అవసరమైతే షాపులు కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. కల్లుగీత కార్మికుల కోసం కేటాయించిన 340 షాపులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. లైసెన్సు ఫీజులో 50 శాతం వారికి సబ్సిడీ అందించి ఆర్థిక తోడ్పాటు ఇస్తున్నామన్నారు. మద్యం షాపుల కేటాయింపును అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హెూలోగ్రాఫిక్ ఎక్సైజ్ లేబుల్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడ తయారైన బాటిల్ అయినా పూర్తి వివరాలు ఒకే చోట లభ్యమయ్యేలా లేబుల్స్ తయారీ జరుగుతోందన్నారు. గత ఐదు సంవత్సరాల పాటు లేబుల్ అనే మాటే లేకుండా చేశారు. కానీ ప్రస్తుతం ట్రాకింగ్ అండ్ ట్రేసింగ్ విధానంతో

..మిగతా 2లో



## జనవరి నెలాఖరుకు

# రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తాం

**ఉపాధి నిధులతో సాగునీటి కాల్వల మరమ్మత్తులకు ప్రయత్నిస్తాం**

**రెవిన్యూ అధికారులు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి**

**ప్రజా సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలి**

**వెనుకబడిన జిల్లా అనే ముద్రను పోగొడతాం**


**ప్రభుత్వ శాఖల సమీక్షలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత**

**జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు గుర్తించాలి**

**: మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం జిల్లా, జనవరి 21 మనం న్యూస్: జిల్లాపై వున్న వెనుకబాటుతనం ముద్రను చెరిపివేసే విధంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అధికారులంతా పూర్తిస్థాయిలో తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర హెూం మంత్రి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇకపై యీ మాట వినబడకూడదని, జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు అంతా కష్టపడి పనిచేసి

..మిగతా 2లో



**జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ**

# వేడుకలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

7

# వయోవృద్ధుల సమస్యలపై రాజ్యసభలో చర్చిస్తా

**ఎంపీ బాబూరావు**



విశాఖపట్నం జనవరి 21 మనం న్యూస్ : దేశంలో వయోవృద్ధులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యసభలో చర్చిస్తానని, వాటి పరిష్కారం కోసం కృషిచేస్తానని, వయోవృద్ధులకు వీలైనంతగా తన సేవలు అందిస్తానని రాజ్యసభ సభ్యులు గొల్లబాబూరావు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు డాబాగార్డెన్స్ ని అల్లూరి విజ్ఞానకేంద్రం ప్రాంగణంలో విశాఖజిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాబూరావు తానుకూడా వయోవృద్ధుడేనని, ఈ సంఘానికి పదివేలు చెల్లించి చీఫ్ పేట్రన్ సభ్యత్వం తీసుకుంటున్నానని ప్రకటించి పదివేలు చెల్లించి సభికులందరిని సంభ్రమాశ్చర్యలకు గురిచేశారు. ఎంతో ఉత్సాహంగా ఆయన ప్రసంగిస్తూ తన ఎదుట, తన సరసన సభలో ఉన్న పెద్దలందరూ ఉత్సాహంగానూ, సంతోషంగానూ ఉండడం, వారి అనుకూల ఆలోచనా ధోరణి, స్నేహ సౌభ్రాతృత్వాలు తనకు ఆనందం కలిగిస్తున్నాయని దేశంలోని వయోవృద్ధులంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, తాను సూర్యదేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. నగరంలో వయోవృద్ధులకు

..మిగతా 2లో

# రాష్ట్రాన్ని నాటు సారా గంజాయి రహితంగా మారుస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

ఎండ్ టూ ఎండ్ మానిటర్ ఉండేలా లేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. మద్యం తయారు చేసిన ప్రాంతం నుండి.. కొనుగోలు దారు చేతికి చేరినంత వరకు ట్రాక్ చేసేలా వ్యవస్థ రూపొందించామన్నారు. అదే సమయంలో కల్తీ మద్యం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం మానిటర్ చేస్తున్నామన్నారు. పొరుగు రాష్ట్రాల నుండి మద్యం దిగుమతి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజల ప్రాణాల విషయంలో శ్రద్ధ చూపుతూ.. తయారు చేసిన మద్యాన్ని ఆరు దశల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారుడు చెల్లించే ప్రతి రూపాయి కూడా ప్రజలకు చేరాలనే లక్ష్యంతో మానిటర్ చేస్తున్నామన్నారు. జే బ్రాండ్లను పూర్తిగా నిరోధించి ఇప్పటికే 150కి పైగా కొత్త బ్రాండ్లు అందుబాటులోకి తీసుకొచ్చాం. మరో 148 బ్రాండ్లు టెండర్ కమిటీ వద్ద రిజిస్టర్ చేసుకున్నాయి. గతంలో కల్తీ మద్యం కారణంగా వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరారు. ప్రాణాలు కోల్పోయారు. అలాంటి దుస్థితి ఎవరికీ కలగకుండా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సమస్యలపై రాజ్యసభలో చర్చిస్తా

**మొదటి పేజీ తరువాయి...**

సామాజిక భవనం లేదని సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆయన స్పందించారు. ప్రభుత్వ శాఖలతో చర్చించి, స్థలం సంపాదించి తన ఎంపీ ప్రాయోజిక నిధులతోను, సీఎస్ఆర్. నిధుల సేకరణ ద్వారాను, సామాజిక భవనం నిర్మాణానికి తాను ఉపక్రమిస్తానని, త్వరలోనే దానిని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. సభలో పాల్గొన్న మరొక విశేష అతిథి నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్




వి. బాలమోహన్దాస్ మాట్లాడుతూ స్వర్గీయ రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వయోవృద్ధుల సామాజిక భవనం కోసం నగరాభివృద్ధి సంస్థ ద్వారా 1600 గజాలు స్థలం కేటాయించారని. అప్పట్లో ఆ భవన నిర్మాణానికి మంత్రుల సమక్షంలో శంకుస్థాపన కూడా జరిగిందని అయితే అది కార్యరూపం దాల్చకపోగా సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా సదరు స్థలాన్ని ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు కేటాయించిందని, దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి వేరొక స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కొత్తూరు మంగపతి స్వాగతం పలికి, స్వాగతోపన్యాసం చేయగా సెక్రటరీ జనరల్ డాక్టర్ పి.కె.జోష్ గత ఏడాదిగా ఈ సంఘం నిర్వహించిన పలు సాంఘిక, సంక్షేమ, సాంస్కృతిక కార్యక్రమాలను గూర్చి వివరించారు. ఫిబ్రవరి నెలలో సుమారు 500 మందికి పైగా వయోవృద్ధులను ఆహ్వానించి మీట్- గ్రీట్- ఈట్ కార్యక్రమాన్ని వినోదభరితంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ముద్రించిన 2025 క్యాలెండర్ను, విశాఖ సమాచారమ్ ముద్రించిన 2025 క్యాలెండర్ను బాబూరావు ఆవిష్కరించారు.

దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జె. మాధవి సభను ఉద్దేశించి అనేక మెళకువలు తెలియజేశారు. వయోవృద్ధులు తమ విషయంలో తామే జాగ్రత్తలు తీసుకోవాలని, తొందరపడి ఆస్థులను కుటుంబీకులపరం చేయరాదని, ఒకవేళ చేయవలసి వచ్చినా తమ హక్కులకు, అధికారాలకు భంగం వాటిల్లకుండా, తమ సంరక్షణను సదరు కాగితాలలో ప్రతిబింబించేలా డాక్యుమెంట్లు ఉండాలని తెలిపారు. వయోవృద్ధుల హక్కులకు చట్టపరమైన రక్షణ ఉందని, ఎవరికైనా సమస్యలు ఎదురైతే తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తాము వెంటనే వారిక సహాయం అందిస్తామని ఆమె ప్రకటించారు.

# జనవరి నెలాఖరుకు రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తాం




**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు ప్రయత్నించాలన్నారు. జిల్లాలో పలు ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్ ఛార్జి మంత్రి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలతో కలసి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గుంతలు లేని రోడ్ల కార్యక్రమం, ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు, రెవిన్యూ శాఖ ద్వారా భూసమస్యల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూసమస్యలపై వినతులు అందించేందుకు వచ్చే వారితో మండలస్థాయి అధికారులు గౌరవంగా ప్రవర్తించి వారి సమస్యలను సావధానంగా వినాలని కోరారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అనుసరించే విధానాలు ప్రభుత్వ ప్రతిష్టను పెంచేవిగా వుండాలన్నారు.

రోడ్లు భవనాల శాఖపై సమీక్ష సందర్భంగా ఆ శాఖ ఎస్.ఇ. కాంతిమతి వివరిస్తూ జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో గుంతలు లేని రహదారుల కార్యక్రమంలో మూడు విడతలుగా రూ.23.51 కోట్లతో జిల్లాలో 176 పనులు చేపట్టామన్నారు. ఇందులో 92 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 84 పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నెలాఖరుకు పనులన్నీ పూర్తిచేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. జనవరి నెలాఖరున జిల్లా వ్యాప్తంగా మరమ్మత్తులు పూర్తయిన రోడ్లన్నింటినీ ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామని మంత్రి అనిత ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని, సంక్రాంతి నాటికే రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా గుంతలు లేని రహదారులు వుండకూడదని నిధులు మంజూరు చేశారని, అందువల్ల రోడ్లు భవనాల అధికారులు ఈ కార్యక్రమం ప్రాధాన్యతను గుర్తించి ముమ్మరంగా పనులు చేయించాలని కోరారు.

జిల్లాలో ఎన్.డి.బి., సి.ఆర్.ఎఫ్. తదితర నిధులతో చేపట్టిన పనుల పరిస్థితిని కూడా మంత్రి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై నిధులు విడుదల కాక నిలిచిపోయిన పనుల వివరాలపై ఆరా తీశారు. గత ప్రభుత్వంలో మంజూరై నిధులు విడుదల కాక నిలిచిన పనులు రూ.70 కోట్ల మేరకు వుంటాయని ఎస్.ఇ. వివరించారు. యీ పనులకు నిధులు విడుదల చేయించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి వెల్లడించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ పనులను పూర్తిచేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేయాలని ఆశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో 3008 పనులను రూ.228 కోట్లతో మంజూరు చేశామని, వీటిలో 1066 పనులు పూర్తయినట్టు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వివరించారు. దాదాపు 94 కిలోమీటర్ల సిసిరోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడం జరిగిందని, రూ.43 కోట్ల విలువైన పనులు పూర్తిచేశామన్నారు. ఈ పనులు పూర్తయిన వెంటనే మరో రూ.65 కోట్ల మేరకు పనులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేశామని కలెక్టర్ వివరించారు. మంత్రి అనిత మాట్లాడుతూ గత ఐదేళ్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం చేసేందుకు పనులు లేక నిర్వీర్యమైపోయిందన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని పూడ్చే విధంగా రానున్న రోజుల్లో ముమ్మరంగా పనులు చేపట్టి పూర్తిచేసేలా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. వందల కోట్లతో సిసిరోడ్లు, డ్రెయిన్లు వంటి మౌళిక వసతులు కల్పించే పనులను మంజూరు చేశామని అందువల్ల యీ శాఖ రానున్న రోజుల్లో మరింత క్రియాశీలకంగా పనిచేయాల్సి వుందన్నారు.

గ్రామాల్లో సాగునీటి కాల్వలు, ఫీడర్ ఛానళ్ల మరమ్మత్తులకు ఉపాధిహామీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని రాజాం శాసనసభ్యుడు కోండ్రు మురళీమోహన్ సూచించారు. వచ్చే వేసవి సీజనులో యీ పనులు చేపడితే రైతాంగానికి ఎంతో ఉపయోగంగా వుంటుందన్నారు.

ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు ఉపయోగపడేలా ఫిష్ పాండ్ల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టి ఉపాధి కల్పించాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సూచించారు. తోటల్లో ఫారం పాండ్ల తవ్వకం ద్వారా నీటినిల్వ కట్టడాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## భూమిని గుర్తిస్తే పరిశ్రమల ఏర్పాటు చేయిస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కనీసం 20 ఎకరాలకు తక్కువ లేకుండా తహశీల్దార్లు ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తే ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని రాష్ట్ర చిన్న మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆర్ అండ్ బి రోడ్లకు ఆనుకొని వున్న స్థలాలను గుర్తిస్తే పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. వీలైతే 20 నుంచి 40 ఎకరాల వరకు భూమిని గుర్తించాలని, దీనిపై తనకు ఈ నెలాఖరు నాటికి నివేదికలు అందజేయాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఫ్రీ హోల్డ్ చేసిన భూములు, రెవిన్యూ శాఖ ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వివరించారు. మ్యుటేషన్లపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి చెప్పారు. భోగాపురం మండలం రామచంద్రపేటలో ఇటీవల తనకు వచ్చిన ఫిర్యాదుపై వివరించగా దీనిని పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్ను ఆదేశించారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన భూసమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అధికంగా వస్తున్నందున తహశీల్దార్లు యీ అంశంలో చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా కృషిచేయాలని ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. సమావేశంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశస్విని, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ఆర్ అంబ్ బి ఎస్.ఇ. కాంతిమతి, పంచాయతీరాజ్ ఎస్.ఇ. శ్రీనివాస్, డ్వామా పి.డి. శారదాదేవి, ఆర్.డి.ఓలు కీర్తి, రామ్మోహనరావు, సత్యవాణి, డి.ఆర్.డి.ఏ పి.డి. కళ్యాణ చక్రవర్తి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ ఉక్కును కాపాడింది చంద్రబాబే

## మంత్రి కొల్లు రవీంద్ర



విశాఖపట్నం, జనవరి 21 మనం న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర సహాయం చేసిందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ఉన్న పల్లా శ్రీనివాసరావు ఆమరణ నిరహార దీక్ష చేశారు. ఈ రాష్ట్రానికి అభివృద్ధి స్టీల్ ప్లాంట్ వల్ల సాధ్యం అవుతుంది. గత వైసిపి పాలన లో కేవలం భూ దోపిడీ కోసం మాత్రమే స్టీల్ ప్లాంట్ వ్యవహారం నడిపారు .

రైల్వే జోన్ భవనాలు ప్రధాని చేతులు మీద ప్రారంభించారు. కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి కి ఇదే నిదర్శనం. 99 శాతం భోగాపురం ఎయిర్ పోర్ట్ ఎర్త్ పనులు పూర్తి అయ్యాయి. 37 శాతం రన్ వే పనులు జరిగాయి.దేశంలో గ్రీన్ ఎనర్జీ లో ఆంధ్ర ప్రదేశ్ ముందు ఉంటుంది. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు కు అడుగులు పడ్డాయి. అనకాపల్లి లో గ్రీన్ స్టీల్ ప్లాంట్ మీద ఆర్సిలర్ సంస్థ మిట్టల్ తొ సిఎం చంద్రబాబు దావోస్ లో ఏం వో యూ చేసుకున్నారు. ఐదేళ్ల క్రితం జగన్ ప్రభుత్వం విశాఖ లో భూములు కొట్టేశారు.దసపల్లా, వాల్తేరు క్లబ్ భూములు కూడా కొట్టే ప్రయత్నం చేశారు. విశాఖ కు టి సి ఎస్ ,గూగుల్, సంస్థలు వస్తున్నాయి. పోలవరం పనులు వేగంగా జరుగుతాయి. పోలవరం నుంచి బాహుదా వరకు అన్ని ప్రాజెక్టుల పరుగు పెడుతున్నాయి. ఏటా పది వేల క్యూసెక్కుల నీళ్ళు అందించే పనులు జరుగుతున్నాయి.

### స్టీల్ ప్లాంట్ లో పునరుత్తేజం తెచ్చింది చంద్రబాబు -పల్లా శ్రీనివాసరావు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రాన్ని ఒప్పించి డబ్బులు తెచ్చింది చంద్రబాబు స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంటే 1998-2000లో బి ఎ ఎఫ్ అర్ కు సహకారం అందించారు. ఆ రోజు మూడు వేల కోట్లు ప్రధాని వాజ్ పేయ్ ద్వారా ఇప్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పుడు 11400 కొట్లు ఇచ్చి కాపాడింది చంద్రబాబు. బాబు ఉంటేనే స్టీల్ ప్లాంట్ ఉంటుంది. ఐదేళ్లు వైసిపి నాయకులు ప్లాంట్ కోసం మానేసి కేసులు కోసం మాట్లాడారు తప్ప మరొకటి చెయ్యలేదు . విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం నుంచి 11400 సాయం రావడం అంత చిన్న విషయం కాదు అని అన్నారు కేంద్ర మంత్రి కుమార స్వామి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలు. 4.1/2 ఏళ్ళు నుంచి కార్మికులు, నిర్వాసితులు పోరాటం మర్చిపోలేనిది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుపోతుందని అపోహాలు సృష్టిస్తున్నారు. టిడిపి కోటి మంది సభ్యత్వం మైలురాయి దాటింది. ఈసారి సాంకేతిక బాగా వినియోగించాం కేవలం 15 సెకన్లు లో మెంబర్ షిప్ ప్రక్రియ పూర్తి అయ్యింది. ఈ ఘనత పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తాంక రామారావుదే 30 ఏళ్ల పార్టీ నడిపిన చంద్రబాబు, నూతన సాంకేతిక జోడించిన యువ నాయకులు నారా లోకేష్ ఘనత.రెండేళ్ల పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను 99 శాతం కెపాసిటీ నడిపితే సెయిల్ లో విలీనం చేయాలని కోరుతాం.స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇస్తే ఇంకా బాగుంటుంది.

స్టీల్ ప్లాంట్ కోసం పోరాడిన నిర్వాసితులు సమస్య కూడా పరిష్కరించడానికి ఆలోచన చేస్తున్నాం.స్టీల్ ప్లాంట్ ఈ ప్రాంత సెంటిమెంట్ గడిచిన ఐదేళ్ళ దుర్మార్గపు పాలన నడిచింది. గంగవరం పోర్టు లో వాటా అమ్మేశారు.కనీసం ఒక్కరోజు కూడా కార్మికులు దగ్గరకు వైసిపి నాయకుడు జగన్ వెళ్ళారా.కేవలం స్టీల్ ప్లాంట్ భూములు కొట్టేసే ప్రయత్నం చేశారు. సమావేశంలో రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

## అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
## ఆటోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచన




విశాఖపట్టణం జనవరి 21 మనం న్యూస్ : ఎన్నో అనర్థాలకు దారితీసే ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదామని అధికారులు, ప్రజలు పరస్పర సహకారంతో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గుర్తించాలని, దానికి దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ వస్తువల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం, ఇతర కార్యాచరణపై జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ అజిత, ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు పాటించాల్సిన పద్ధతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



45 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్, బస్టాండు, పెద్దపెద్ద షాపింగ్ కాంప్లెక్సులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, మద్యం దుకాణాలు, పర్యాటక ప్రాంతాలు తదితర చోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించాలని, సంబంధిత సర్క్యులర్లను కింది స్థాయి కార్యాలయాలకు పంపించాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అంకిత భావంతో అందరూ వ్యవహరించాలని సూచించారు. ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండాలని, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఆలయాల్లో, ఆలయ పరిసరాల్లో, పాఠశాలలు, మద్యం దుకాణాలు, సమీప ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా, విక్రయించకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆటోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విశాఖ డెయిరీ ఉత్పత్తుల ద్వారా విక్రయించే కవర్లను వినియోగదార్ల నుంచి మళ్లీ తిరిగి సేకరించాలని డెయిరీ అధికారులకు చెప్పారు. అవగాహన ద్వారా మార్పు తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని, అప్పటికీ మార్పు రాకపోతే జరిమానాలు వేయాలని, కేసులు పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ అజిత, జీవీఎంసీ సీఎంవో సురేశ్, జోనల్ కమిషనర్, నేవీ, పోలీసు, పరిశ్రమలు, విద్యాశాఖ, ఇతర వివిధ శాఖల అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 60 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సొలగంపుట్టు

## వందనపల్లి బీటీ రోడ్డు

ముంచంగిపుట్టు జనవరి 21 (మనం న్యూస్) : ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ సొలగంపుట్టు నుండి వందనపల్లి గ్రామం వరకు 60 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక సర్పంచ్ వంతల రత్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంతకుముందు చాలామంది అధికారంలో ఉండి కూడా రోడ్డు సమస్యను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. స్వతంత్రం వచ్చి 76 ఏళ్ల తర్వాత పంచాయతీల ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యాలు అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని ఆమె అన్నారు. తమ గ్రామాలకు బీటీ రోడ్డు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంతల రత్నాతో పాటు ఎంపీటీసీ చెండా కొండమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు వంతల మోహన్ రావు, జగన్నాథం, కొండలరావు, వార్డ్ మెంబర్ కొర్ర సోమన్న, ఇంజనీరింగ్ జేఈ మురళీకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "నౌకాచరితం " శీర్షికపై శ్రావ్యంగా గానం

## ఆరాధన ట్రస్ట్ కళాబారతిలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ఉత్సవాలలో ఇవాళ ఐదవ రోజు

విశాఖపట్నం జనవరి 21 మనం న్యూస్ : నౌకా చరిత్రలో ఉన్న ప్రముఖమైన కీర్తనలను తీసుకొని "నౌకాచరితం "అనే శీర్షిక మీద నలభై మంది కళాకారులు రెండు వేదికల నిండా కూర్చుని గురువు ఆకొండిడి వెంకటరావు ఆధ్వర్యంలో శ్రావ్యంగా గానం చేసేరు. 'శ్రీరామదాస' డాక్టర్ రాంబాబు వీరి కార్యక్రమానికి మెచ్చుకొని రాబోయే మే 31వ తారీకు త్యాగరాజ స్వామి వారి జయంతి రోజున వారికి భజన సంప్రదాయ కీర్తనలు పాడే అవకాశాన్ని ఇస్తామని ప్రకటించారు. సంగీతం పట్ల పిల్లలు అధికంగా ఆకార్షితులై నేర్చుకోవడం ఆనందదాయకం అని, ఇది మంచి పరిణామం అని అధ్యక్ష కార్యదర్శులు అన్నారు.



# పోలీసు కార్యాలయ ఆధునీకరణకు చర్యలు చేపడతాం

**రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత.
ఆరు మాసాల పసిబిడ్డపై
అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి
ఐదు మాసాల్లో శిక్ష పడేటట్లుగా చర్యలు
చేపట్టిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను
అభినందించిన హెూం మంత్రి
గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు
తీసుకోవాలని హెూం మంత్రి ఆదేశం**



విజయనగరం జిల్లా, జనవరి 21 మనం న్యూస్: రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు పుష్ప గుచ్ఛంను అందించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా పోలీసు మరియు ఆర్మ్ డ్ రిజర్వు కార్యాలయాల అభివృద్ధి మరియు ఆధునీకరణకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని జిల్లా ఎస్పీని కోరారు. పోలీసు కార్యాలయంలోని ప్రతీ సీటును సందర్శించి, మినిస్టీరియల్ సిబ్బంది నిర్వర్తించే విధులు, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ప్రతీ రోజూ ఉదయం 4గంటలకే విధులకు హాజరవుతున్నారని, రేపటితో నియామక ప్రక్రియ ముగుస్తున్నట్లుగా హెూంమంత్రికి జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, మంత్రి అనిత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంను, ఆర్మ్ డ్ రిజర్వు కార్యాలయాన్ని సందర్శించారు. పోలీసు నియామక ప్రక్రియ ఏవిధంగా జరుగుతున్నది జిల్లా ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. నియామక ప్రక్రియ పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖ బలోపేతం అవుతుందన్నారు. ఇటీవల రామభద్రపురం పోలీసు స్టేషనులో ఆరు మాసాల పసికందుపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కేసు నమోదైన ఐదు మాసాల వ్యవధిలోనే 25 సం.లు జైలుశిక్ష విధించే విధంగా ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినందుకుగాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను మంత్రి అనిత అభినందించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాలు, డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్ళు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఒక డ్రోన్ 20మంది పోలీసులు చేసే పని చేసే అవకాశం ఉందని, ప్రతీ పోలీసు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ పొందాలన్నారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషనుకు డ్రోన్ ఆవస్యకత ఉందని, త్వరలో 30 డ్రోన్సు అందించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రోన్స్నువినియోగించేందుకు అవసరమైన శిక్షణను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రోన్ శిక్షణలో మహిళా పోలీసు కానిస్టేబుళ్ళకు ఎక్కువగా ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అనిత ఆదేశించారు. హెూం మంత్రి అనిత వెంట మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిధి గజపతిరాజు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఒఎస్టీ అనిల్ పులిపాటి, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## జలాశయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన మాచ్ ఖాండ్ విద్యుత్ ఉద్యోగుల బృందం

ముంచంగిపుట్టు జనవరి 21 (మనం న్యూస్) : అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు పంచాయతీ కేంద్రంలో గల మాచ్ ఖాండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరునందించే జలాశయ పరిసర ప్రాంతాలను విమానయ శాఖ మచ్ ఖాండ్ విద్యుత్ ఉద్యోగుల బృందం డ్రోన్ కెమెరాల సహాయంతో మంగళవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బృందం మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా బోటు షికారు ప్రాజెక్టు ఎంత మేర జలాశయంలో అనుకూలమో పరిశీలన చేశామన్నారు. రిజర్వాయర్ అనుకొని ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి విద్యుత్ శాఖకు సంబంధించిన భూమి ఎంత మేరకు ఆవరించి ఉందో డ్రోన్ కెమెరా సహాయంతో సర్వే నిర్వహించగా గొడ్డిపుట్టు గ్రామంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్టు గుర్తించమన్నారు. అనంతరం రిజర్వాయర్ చుట్టుపక్కల బృందా సభ్యులు క్షుణ్ణంగా పరిశీలన చేసి ఆ నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళనున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నర్సమ్మ, పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, ఆర్ ఐ లు, రవి కామరాజు, లతోపాటు వైసీపీ నేతలు ఎండి సులేమాన్, భగత్రం, టిడిపి నేత, వి రామస్వామి, సదానందం, సచివాలయ సిబ్బంది, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 2026 మార్చి నాటికి గృహ నిర్మాణాలు పూర్తి

**పిఎం జన్ మన్ పురోగతిపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



అల్లూరి జిల్లా పాడేరు, జనవరి 21 మనం న్యూస్: పిఎం జన్ మన్ కింద నిధుల కొరత లేదని, 2026 మార్చి నెలాఖరులోగా అన్ని పివిటిజి గ్రామాలలో అర్హులైన గిరిజనులకు కేటాయించిన గృహ నిర్మాణాలను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కొత్త డిల్లి భారత్ మండపం హాలులో జరిగిన పిఎం జన్ మన్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలు జరుగుతున్న పిఎం జన్ మన్ పథకం గురించి వివరించారు. జిల్లాలో పివిటిజిలకు 25,578 గృహాలు అవసరమని గుర్తించడం జరిగిందని, 23,766 గృహాలు మంజూరు కాగా 226 పూర్తీ చేయడం జరిగిందని మిగిలినవి ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. అదేవిదంగా నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగమించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

576 రహదారుల నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, 178 ఆవాసాలకు 146 రహదారులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అద్దె భవనాలలో ఏర్పాటు చేసిన 28 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయడం జరిగిందని, మరో 61 అంగన్వాడి కేంద్రాలు కొత్తగా మంజూరు జరిగిందని, వాటికి సంబంధించిన అంగన్వాడీ హెల్పర్లను నియమించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జల జీవన్ మిషన్ కింద 1660 పివిటిజి గ్రామాలకు కొళాయి కనెక్షన్ల మంజూరు కాగా 257 గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 59 మాలి పర్పోజ్ కేంద్రాలు మంజూరు కాగా 57 కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, అందులో 27 కేంద్రాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. జిల్లాలో 16 విడివికే లలో 800 మంది సభ్యులు ఉన్నారని, వారంతా విడివికే ఉత్పత్తులను తయారు చేసి విడివికే కేంద్రాల ద్వారా అమ్మకాలు జరుపుతూ స్వయం సమృద్ధి సాధిస్తున్నారని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, హౌసింగ్ పిడి ఎ. బాబు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీ సొత్తు రికవరీ మేళా

**విశాఖలో నలుమూలల చోరీకి గురైన సొత్తును సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చి చేతులు మీదగా బాధితులకు అందజేత**




విశాఖపట్నం జనవరి 21 మనం న్యూస్ : విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం రికవరీ మేళా నిర్వహించారు. సిటీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్స్ లో నమోదైన చోరీ కేసుల్లో రికవరీ అయిన సొత్తును బాధితులకు పోలీస్ కమిషనర్ మేళా ద్వారా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెల నిర్వహిస్తున్న మేళాలో అత్యధికంగా రికవరీ ఈనెల వసూలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పండుగ సమయాలు కావడంతో చోరీలు విశాఖలో జరుగుతున్నాయని గత మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్న చోరీలకు కట్టడి చేస్తూ ఆధునిక పరిజ్ఞానంతోనూ మరియు క్రైమ్ డివిజన్ చాతుర్యంతో మునుపటి కన్న క్రైమ్ రేటు తగ్గిందని ఇందుకు సహకరించిన క్రైమ్ విభాగానికి సంబంధించిన అధికారులు అందరికి అభినందనలు తెలియజేశారు. చోరీ రికవరీ అయిన సొత్తు వివరాలు తెలియజేశారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. (పుత్తడి) బంగారం ఒక కేజీ, వెండి ఆభరణాలు రెండున్నర కేజీలు, నగదు 12 లక్షల 760 ,ద్విచక్ర వాహనాలు 10 ,1 మూడు చక్రాల వాహనం ఆటో, మొబైల్ ఫోన్లు 329 ,కాపర్ కేబుల్ 100 మీటర్లు, సొత్తును నేరస్తుల నుండి రికవరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వాటి విలువ అక్షరాల 90 లక్షల 53,226 రూపాయలు ఉంటుందని తెలిపారు. క్రైబ్ రేట్ ని తగ్గించేందుకు త్వరలో నవయుగ నిర్మాణం పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్రైమ్ రేటు తగ్గించేందుకు విద్యార్థి దశ నుంచే ప్రణాళికలు ఏ విధంగా చేపట్టాలో ప్రతి పాఠశాలలోనూ కళాశాలలోనూ అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. నిరంతరం క్రైమ్ జరిగే పోలీస్ స్టేషన్లను గుర్తించి హాట్స్పాట్లుగా ఏర్పాటైన వాటిని నివృత్తి చేసేందుకు డ్రోన్ సాంకేతిక టెక్నాలజీని కూడా ఉపయోగిస్తామని ఆయన అన్నారు. సిటీ పరిధిలో ఏ నగరాన్ని చూసిన విశాఖను తలదన్నే విధంగా తయారు చేసేందుకు అభివృద్ధి చెందుతున్న సిటీలో క్రైమ్ రేట్ ని తగ్గించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన తెలియజేశారు. క్రైమ్ డిసిపి కే.లతా మాధురి మాట్లాడుతూ వ్యవస్థలో పారదర్శకతకు కొలమానంగా పోలీస్ కమిషనర్ చర్యలు ఉంటున్నాయని దానికి ఒక ఉదాహరణ తెలిపారు ఒక కానిస్టేబుల్ వృత్తి ఒత్తిడిని తట్టుకోలేక చనిపోతున్నాను అని సిపి గారికే తెలియపరచడం కొసమెరుపు అయితే ఆ విషయాన్ని చాకచక్యంగా పరిష్కరిస్తూ సిపి ఔదార్యాన్ని ప్రజలందరికీ తెలియపరిచారు. ఒక మరణాన్ని ఆపి తన సమస్యను ఏ విధంగా పరిష్కరించారో తెలియజేశారు. చోరీ కేసుల్లో నిందితుడులా ఒక్క మంచి వాడు కూడా బలి కాకూడదనే దర్యాప్తులో ప్రతి ఒక్కరు ఆలస్యమైన ఆధారాలతో పట్టుకోండి అంటూ ఒత్తిడిని జయించండి అంటూ అధికారులకు సిబ్బందికి తెలియచేశారని ఆమె తెలిపారు.సిటీ పరిధిలో సర్వస్వం కోల్పోయిన బాధితులు రాదు అనుకున్న నగదును బంగారాలను సిపి చేతుల మీదుగా అందుకోవడంతో వ్యవస్థను మరియు సిటీ పోలీస్ కమిషనర్ అవలంబిస్తున్న చర్యలను పలువురు హర్షించారు. వ్యవస్థ పై మరింత గౌరవం పెరిగిందని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో క్రైమ్ డిసిపి లతా మాధురి, సిసిఎస్ క్రైమ్ విభాగం ఏ వెంకటరావు క్రైమ్ విభాగం ఏసిపి లక్ష్మణరావు, హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్ విభాగం సిఐ జి శ్రీనివాస్, మల్కాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సై ఎంవి రమణ ,పెందుర్తి క్రైమ్ విభాగం ఎస్సై సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య ఏర్పాటు నిర్వహిచిన

## పశు వైద్య సిబ్బంది

పెదబయలు జనవరి 21మనం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల పరిధిలోని కిముడుపల్లి గ్రామ పంచాయతీ లో గడుగుపల్లి , గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాతమకంగా నిర్వహించే పశు వైద్య శిబిరాలు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సౌజన్య దేవి ఆమె మాట్లాడుతు గడుగుపల్లి గ్రామంలో 137 గొర్రెలు,పెద్ద పశువులు 56 ఆవులు 27,మేకలు నట్టల నివారణ పై వాటిని తనిఖీ చేసి వైద్య పరీక్షలు నిర్వహించరు ,అనంతరం స్థానిక సర్పంచ్ శోభారాణి తో ఉచ్చిత మందులు పడి రైతు కుటుంబాలు కు పంపిణీ చేశారు,ముగా జీవులకు ప్రభుత్వం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ,ఈ ఉచ్చిత పశు వైద్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రజలు అన్ని గ్రామ పంచాయతీ లో పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని , స్థానిక సర్పంచ్ శోభారాణి, డాక్టర్ సౌజన్య దేవి,కోరారు,ఈ కార్యక్రమంలో స్వామి,గణేష్, గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు,



# మెడికల్ కళాశాలలో ఆదివాసులకు ఉద్యోగాలు దక్కేనా

పెదబయలు జనవరి 21మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి: కూడ రాధాకృష్ణ అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో ఆదివాసులకు ఉద్యోగాలు వచ్చేనా... అనే ప్రశ్న గాని కనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు వారు మాట్లాడుతూ: ఇటీవల అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో 244 పోస్టులకు గాని నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసినదే. అయితే జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో, ఇప్పుడు ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న రిక్రూట్మెంట్లో ఆదివాసులకు ఎటువంటి ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు పూర్తిగా లేకపోవడం, ఆదివాసి ఉద్యోగాలకు ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వకపోవడం, ఉన్నత చదువులు చదివి ఉన్న నిరుద్యోగ యువత ఏ ఉపాధి అవకాశాలు లేక మైదాన ప్రాంతంలో యువత అంతా కంపెనీలకు ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొన్న పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో మెడికల్ కళాశాల నోటిఫికేషన్లు వేలాదిమంది నిరుద్యోగులు అప్లై చేయటం జరిగింది. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దొరికే పరిస్థితి లేనట్టే కనిపిస్తుంది. అందుకాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి అరకులోఎన్నికల్లో ఇచ్చిన ఆమీల్లో భాగంగా జీవో నెంబర్ 3 కి బదులుగా ఆల్టర్నేటివ్ జీవో తీసుకువచ్చి ఆదివాసులకు వందకు 100% ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన చేసి ఉన్నారు. కనుక ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు వందకు వంద శాతం కేటాయించాలని మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఆదివాసులతోనే భర్తీ చేయాలని, ఆదివాసి నిరుద్యోగుల వలసల లను నివారించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు కుంబిడి చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# బీజేపీని విశాఖ జిల్లా అంతటా విస్తరిస్తాం

**జిల్లా నూతన అధ్యక్షుడు పరశు రామరాజు**

విశాఖపట్నం, జనవరి 21 మనం న్యూస్: విశాఖ జిల్లా వ్యాప్తంగా బీజేపీని ప్రతి గడపకు తీసుకు వెళ్లి పార్టీని జిల్లా అంతటా విస్తరించడానికి గట్టిగా కృషి చేస్తానని జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎంఎంఎన్ పరశురామ రాజు తెలిపారు. విశాఖ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమం మంగళవారం లాసన్స్ బే కాలని నగర బీజేపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం తనను బీజేపీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిందన్నారు. తాను నిత్యం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారందరి సహకారంతో జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

అరకు జిల్లా బీజేపీ ఇన్చార్జిగా ఉన్న మంతెన మురళీ నాగ పరశు రామరాజును విశాఖ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు నగర బీజేపీ తాజా మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర ప్రకటించారు. గత అయిదు సంవత్సరాలుగా జిల్లా బీజేపీ అధ్యక్షునిగా పని చేసిన తనకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పేరు పేరునా పరశురామరాజు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సాగి కాశీ విశ్వనాధ రాజు, ఎమ్మెల్యే పెనుమత్స విష్ణు కుమార్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి, పొన్నగంటి అప్పారావు, రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చ నాయకులు కె.వి.రమణ, నాగేంద్ర, బీజేపీ మహిళా నాయకురాలు సుహాసిని ఆనంద్, రాష్ట్ర బీజేపీ మహిళా ఓబీసీ ప్రత్యేక ఆహ్వానితురాలు కూరాడ పావని తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం

అల్లూరి జిల్లా, జనవరి 2 మనం న్యూస్ : జాతీయ రహదారి భద్రత మాసో స్థావలు కార్యక్రమం కింద పాడేరు ఐ టి డి ఎ పక్కన దేవాలయం హాల్ లో ఆటో, జీపు డ్రైవర్లు కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేసినందుకు జిల్లా రవాణా అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ లీలాప్రసాద్ జిల్లా రవాణా అధికారి, కోడి వాసు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, డి వెంకట్రావు కంటి స్పెషలిస్ట్ మరియు ఇతర ఆరోగ్య శాఖ, రవాణా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.





# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

ఎటపాక: జనవరి21 మనం న్యూస్: పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నందిగామ, పిచ్చుకల పాడు లో పశు అరోగ్య శిబిరాల నిర్వహించిన శిబిరాల్లో పాల్గొని అయన మాట్లాడారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు ఈనెల 31 వరకు ప్రతి గ్రామ పంచాయితీలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించినట్లు చెప్పారు. ఎదకు రాని ఆరోగ్యం సరిగ్గా లేని పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసినట్లు తెలిపారు. బాహ్య, పరాన్న జీవులను నిర్మూలనకు వైద్యం చేయడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, స్థానిక నాయకులు, పశు వైద్యాధికారి మహేశ్వరరెడ్డి, ఎల్ ఎస్ ఏ ప్రభాకర్, ఏ హెచ్ ఎస్ ధర్మరాజు, అల్లేస్, రమేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

# భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను వేడుకలా నిర్వహిద్దాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తాం జిల్లా కలెక్టర్

విశాఖపట్నం జనవరి 21 మనం న్యూస్ : భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హైస్కూల్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వందేళ్లు పూర్తి చేసుకున్న హైస్కూళ్లు అరుదుగా ఉంటాయని, వాటి సరసన భీమిలి హైస్కూల్ చేరడం గర్వకారణమని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఆశీర్వదిస్తూ, సావనీర్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశం పంపారని వెల్లడించారు. ఫిబ్రవరి 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు జరగబోయే ఈ కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించనున్నామని తెలిపారు. సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్ సుందరీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు, పూర్వ విద్యార్థుల సంఘానికి సూచించారు. హైస్కూల్ లో టాయ్ లెట్లు, తరగతి గదులు, అసంపూర్తి భవనాల నిర్మాణం తదితర పనులకయ్యే నిధులను సమకూర్చడానికి తన మిత్రులు ముందుకు వచ్చారని, ఉత్సవాల సమయంలో ఆ పనులకు శంకుస్థాపన చేసి



సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘాన్ని విస్తృతం చేయడం ద్వారా అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం డేటా బేస్ లో ప్రస్తుతం 2 లక్షల మంది వివరాలు ఉన్నాయన్నారు. అనుకున్న సమయానికి పైలాన్ సహా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని కోరారు.

## యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తాం జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించి శతాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక అధికారులంతా పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. పచ్చదనం పెంపుదలకు, పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సుందరీకరణ చేపట్టాలని, వచ్చే పది రోజుల్లో స్కూల్ రూపరేఖలు మారిపోవాలని అక్కడి అధికారులకు నిర్దేశించారు. భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని తనతో చర్చిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించాలని, భీమిలి గర్వపడేలా ఏర్పాట్లు చేయాలని, విద్యా సంబంధిత ఫలితాలు మరిన్ని వచ్చేలా కృషి చేయాలని సూచించారు. పూర్తి స్థాయి సన్నద్ధతా ఏర్పాట్లపై కలెక్టరేట్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల లోగోను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు గాడు అప్పలనాయుడు, పార్వతీశం, షణ్ముఖరావు, లక్ష్మణరావు, పి.శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్ అప్పలకొండ, గంటా నూకరాజు పాల్గొన్నారు.





# కాలపరిమితి చెల్లకముందే పెచ్చులూడిన కుమడ- బుసిపుట్టు రోడ్డు

## మరమ్మత్తుల పేరుతో రోడ్డు అస్తవ్యస్తం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ముంచంగి పుట్టు జనవరి 21 (మనం న్యూస్): పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా ఏఓబి సరిహద్దు పిడి రోడ్డు నుండి రూడకోట మీదుగా కుమడ బూసిపుట్టు, జామిగూడా గ్రామ పంచాయతీ సరిహద్దు గ్రామాల నుండి ఒరిస్సా బోర్డర్ వరకు తారు రోడ్డును నిర్మాణాలు చేపట్టి కనీస కాలపరిమితి చెల్లకముందే తారు రోడ్డు పెచ్చులు పెచ్చులుగా ఊడి ,ఎక్కడ బడితే అక్కడ గుంతలు ఏర్పడి రోడ్డు తీవ్రంగా ధ్వంసమైంది. అప్పటి ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు అంచనా విలువ 1321.20 లక్షలతో దాదాపు 19 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారుడు ప్రభుత్వ నియమ నిబంధనాలను పూర్తిగా ఉల్లంఘించి,ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్లే ఏఓబి కనెక్టింగ్ తారు రోడ్డు ధ్వంసమైందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళనతో వ్యక్తం చేశారు.ఆదివాసి మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు బూసిపుట్టు వారపు సంతలో వెళ్లి నిత్యవసర సరుకులు తెచ్చుకోవానేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కుమడ, బూసిపుట్టు, జామిగూడా, గిన్నెలకోట గ్రామ పంచాయతీ ప్రజలు పెదబయలు, ముంచంగిపుట్టు మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి అవసరతలు తీర్చుకునేందుకు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు. అత్యంత మారుమూల ప్రాంత గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురైన వారిని గర్భిణీ బాలింతలను అత్యవసర వైద్య సేవలకు తరలించేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నామన్నారు. రోడ్డు మరమ్మత్తుల పేరుతో రోడ్డంతా అస్తవ్యస్తంగా తయారైందని దీంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆపోతున్నారు.కాల పరిమితి చెల్లక మునుపే ధ్వంసమైన తారు రోడ్డును మెయింటినెన్స్ నిధులు తక్షణమే కేటాయించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ ఐటీడీఏ,కార్యాలయలు ముట్టడి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధ్వంసం అయిన తారు రోడ్డును చేసేందుకు గుత్తేదారుడు నెలలు తరబడి కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి మాంటినెన్స్ నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుకు అనుసంధానం చేస్తున్న రోడ్డును తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ప్రజాల రాకపోకల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.









# 29 నుంచి గీతంలో ఎక్సలెన్స్‌మీట్-2025

మధురవాడ జనవరి 21 మనం న్యూస్ : వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ముడు రోజుల పాటు నిర్వహించే గీతం ఎక్సలెన్స్ మీట్ (జెమ్) 2025ను ఈ ఏడాది జనవరి 29,30,31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. మంగళవారం నాడు జెమ్%-%2025 ఆహ్వానం కమిటితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో జెమ్ వివరాలను వెల్లడించారు.జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి వివరాలను తెలియ జేస్తూ గత 30 సవత్సరాలుగా "జెమ్"ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేధికగా జెమ్ నిలిచిందన్నారు. ఈ ఏడాది "సామర్థ్య" పేరిట నిర్వహిస్తున్న జెమ్%-%25 యువజనోత్సవాన్ని "భవిష్య యువతను నాయకత్వ లక్షణాలతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవ వనరుల ప్రాధాన్యతను, సంస్థల నిర్వహణలో హ్యూమన్ రిసోర్స్ మేనేజర్‌ల ప్రాధాన్యతను తెలిపే విధంగా 29వ తేదీన ఛీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్స్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నిపుణులు హాజరై యువతకు దిశానిర్ధేశ్యం చేస్తారని పేర్కొన్నారు. 30,31 తేదీలలో విద్యార్థులకు వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా విద్యార్థులు భాగస్వామ్యులు అయ్యే విధంగా వాణిజ్యరంగంలో విభాగాలు ఏవిధంగా పనిచేస్తాయో అదే విధంగా జెమ్-25 నిర్వహణలో విద్యార్థులు ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, సెక్రెటరి, ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, ఛీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, క్రియేటివ్ డైరక్టర్, కల్చరల్ డైరక్టర్, స్పోర్ట్సు డైరక్టర్, మీడియా డైరక్టర్ హెూదాలో అనుభవ పూర్వకంగా తెలుసుకునేందుకు పనిచేస్తారని పేర్కొన్నారు.




వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులకు నిర్వహణ సామర్థ్యం పెంచడానికి జెమ్ 25 వేధికగా ఉపయోగపడుతుందన్నారు. జెమ్25 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఎస్.మిశ్ర మాట్లాడుతూ యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులలో మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెమ్-25 కో సిఇఓ కె.చెర్రి హేడ్‌స క్రికెట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

విజేతలకు నగదు బహుమతులను, సర్టిఫికేట్‌లను అందజేస్తామన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. విలేకర్ల సమావేశంలో కార్యక్రమంలో జెమ్-25 నిర్వాహక కమిటి బృంద సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

గంగవరం జనవరి 21 మనం న్యూస్ :జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గంగవరంలో రోడ్డు భద్రత పై వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు శ్రీ చక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీవో రాజేష్ కుమార్, ఎస్ ఐ వెంకటేష్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ పరిమితిని మించి వాహనాల్లో ప్రయాణికులు లెక్కించవద్దన్నారు లైసెన్సులు ఇన్సూరెన్స్ లు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. స్థానిక ఆటో యూనియన్ నాయకులు రాంబాబు రాధాకృష్ణ సుబ్బు శ్రీను, ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గంగవరంలో రోడ్డు భద్రత పై వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు శ్రీ చక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీవో రాజేష్ కుమార్, %ంఱ% వెంకటేష్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ పరిమితిని మించి వాహనాల్లో ప్రయాణికులు లెక్కించవద్దన్నారు లైసెన్సులు ఇన్సూరెన్స్ లు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. స్థానిక ఆటో యూనియన్ నాయకులు రాంబాబు రాధాకృష్ణ సుబ్బు శ్రీను, ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు. గంగవరంలో రోడ్డు భద్రత పై వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు శ్రీ చక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీవో రాజేష్ కుమార్, ఎస్ ఐ వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ పరిమితిని మించి వాహనాల్లో ప్రయాణికులు లెక్కించవద్దన్నారు లైసెన్సులు ఇన్సూరెన్స్ లు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. స్థానిక ఆటో యూనియన్ నాయకులు రాంబాబు రాధాకృష్ణ సుబ్బు శ్రీను, ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.





# జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి జిల్లా, జనవరి 21 మనం న్యూస్: జాతీయ స్ఫూర్తి ప్రస్ఫుటించేలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీన అనకాపల్లి ఎన్.టి.ఆర్. స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్రదినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధిత శాఖల సమన్వయంతో సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు నిర్ధేశించిన మినిట్ టు మినిట్ అనుసరించి ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే ప్రధాన వేదికు సంబంధించి ఏర్పాట్లు ప్రొటోకాల్ కు అనుగుణంగా రూపొందించాలన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే అతి ముఖ్య అతిధులకు, విఐపిలు, ఇతర ప్రజా ప్రతినిధులకు, సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేక గ్యాలరీలు, సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్ఫూర్తి, సమగ్రత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రగతిని కనబర్చేవిధంగా ఆకర్షణీయంగా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. అందరి సమిష్టి కృషితో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

సమావేశంలో ఎస్.పి. తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డి ఒ లు షేక్ ఆయిషా, వివి రమణ, ఎఎస్పి దేవప్రసాద్, సిపిఒ జి.రామారావు, కలెక్టరేట్ ఎఒ బి.వి.రాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

